BHARATH SAMACHAR DIGITAL

28, అక్టోబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

ఐచర్ వ్యాను ను ఢీకొట్టిన టిప్పర్



భారత్ సమాచార్,మంచిర్యాల జిల్లా: తాండూర్ మండలంలోని తంగళ్ళపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఎదురుగా గల సర్వీసు రోడ్డుపై నిలిచి ఉన్న సుబాబుల్ కర్ర లోడ్ తో ఉన్న ఐచర్ వ్యానును సోమవారం రాత్రి వెనుక వైపు నుండి మట్టి టిప్పర్ ఢీ కొట్టింది.

ప్రమాదంలో టిప్పర్ ముందు భాగం, ఐచర్ వ్యాను వెనుక భాగం ధ్వంసం అయ్యాయి.టిప్పర్ క్లీనర్ వైపు క్లీనర్ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఐచర్ వ్యానును ఢీ కొట్టిన వెంటనే టిప్పర్ డ్రైవర్ పరారయ్యాడు. సర్వీసు రోడ్డుపై రెండు వైపుల ఇలాంటి వాహనాలను నిలపకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, మందిరానికి వచ్చే భక్తులు కోరుతున్నారు.

మరిన్ని కథనాలు:

> మంచిర్యాల జిల్లాలో నకిలీ నోట్ల కలకలం

© 2025 Bharath Samachar